## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వహీద్ పటేల్



**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 17, ప్రభాతవార్త:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పురష్కరించుకుని కొనసా గుతున్న ప్రచారంలో ఆదివారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు వహీద్ పటేల్ పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వహీద్ పటేల్ మాట్లాడుతూ ఎంఐఎంకుల, మతాలకు అతీతంగా పని చేస్తుందని, అందుకు ప్రజలకు ఎంఐఎం వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి ఎంఐఎంతోనే సాధ్యమవు తుందని, అందుకు ఎంఐఎం అభ్యర్థి సయ్యద్ మోయిన్‌ను (గాలిపటం గుర్తు) శాసన సభ తలుపులు తట్టే లా ఆశీర్వదించాలని ప్రచారంలో ప్రజలకు వినతి చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## వరి కొయ్యలు కాల్చడం మంచి పద్ధతి కాదు

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి : రాధిక

**సిద్దిపేట రూరల్, నవంబరు 17, ప్రభాతవార్త :** యాసంగి పంట సాగుకు సిద్దమవుతున్న రైతలు ప్రస్తుతం కోసిన వరి కొయ్యలను పొలంలోనే కాలుస్తున్నారని అలా చేయడంతో నేలా సారం కోల్పోతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతులు వరి కొయ్యలను కాల్చడం వలన వాతావరణం కాలుష్యం కావడంతో పాటు భూసారం తగ్గడం వరి పంటకు మేలు చేసే మిత్ర పురుగులు మరణించి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా పొలంనే కలియ దున్నడం ద్వారా సేంద్రీయ ఎరువుగా మారి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పొలనం దున్నె ముందు సింగిల్ సూపర్ ఫాస్పెట్ పొలంలో చల్లితే కొయ్యలు త్వరగా కుళ్లిపోయి ఎరువుగా మారుతుందన్నారు. రైతులు వరి కొయ్యలు కాల్చడం మంచి పద్దది కాదన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు.



నిత్యం కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

## మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, నవంబరు 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామిని కార్తీక మాసం మూడో ఆదివారం సందర్భంగా భక్తులు పెద్దయెత్తున్న తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. దీంతో స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారి నిత్యం కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్వామి వారి పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు సమర్పించి పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో బాలాజీ, ఏఈవో బుద్ది శ్రీనివాస్ దగ్గరుండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షంచారు. స్వామి వారి దర్శనానికి 20 వేలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు,నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## మిన్‌పూర్‌లలో హనుమాన్ చాలీసా పారాయణం



మిన్‌పూర్‌లో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం దృశ్యం

**పుల్కల్, నవంబరు 17, ప్రభాతవార్త:** మండల పరధిలోని మిన్‌పూర్‌లో ఆదివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయం చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వారినికి ఒక గ్రామంలో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా ఆదివారం మిన్‌పూర్‌లో నిర్వహించిన పారాయణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మ ప్రసాద్ సహ ప్రముఖ్ సుభాష్ చందర్ పాల్గొని సామూహికంగా హనుమాన్ చాలీసాను పారాయణం చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ హిందూ సమాజం సంఘటితం అయ్యేందుకు, వ్యక్తి నిర్మాణానికి దేవాలయాలు ఎంతగానో తోడ్పడుతాయని, అందుకు యువత ఆలయాలకు చేరుకుని సమాజంలో కొనసాగుతున్న విషయాలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ సమాజ పరిరక్షణకు నిరంతరం అవగాహన కల్పించుకునేందుకు సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జోగిపేట ప్రఖండ అధ్యక్షులు కరుణాకర్, భజరంగ్‌దళ్ జోగిపేట ప్రఖండ ప్రముఖ్ శ్రీకాంత్, పుల్‌కల్ మండల సంయోజక్ వినయ్, సహ సంయోజక్ పవన్ కళ్యాణ్, మండలంలోని ఆయా గ్రామాల భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన టిపిటిఎఫ్ కార్యవర్గం సభ్యులు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 17 ,ప్రభాతవార్త:** టిపిటీఎఫ్ సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా జనరల్ కౌన్సిల్‌లో జరిగిన. సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా యం. సోమ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బిచ్చయ్య, జనార్ధన్ రెడ్డి, నాజర్ పటేల్, మత్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, గోవింద్, బాబూరావు, విఠల్, జిల్లా కార్యదర్శులుగా అశోక్ కుమార్, చంద్ర ప్రకాష్, రాంతీర్థ్ నర్సింలు, సుమలత, బాణోత్ రవీందర్, మేకల శ్రీనివాస్, మహేశ్వర్ రావు, రాధ, శ్రీనివాస చార్యులు, జగన్నాథం, రాష్ట్ర కౌన్సిలర్లుగా సంజీవయ్య, సునీతా ఖన్న, రాజారెడ్డి, లక్ష్మయ్య యాదవ్, శ్రీనివాస్, భవాని, నాగేశ్వర్, జీవన్ రావు, రాంచందర్ భీంవంశి, గీతా మాలిని, భాస్కర్, కమ్రొద్దీన్, వెంకట్ రాథోడ్, సుభాష్ బాబు, భూమి శ్రీనివాస్,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా నాగన్న, సభ్యులుగా ఆనందం, బి. రాములు, అకడమిక్ సెల్ కన్వీనర్ గా సాయిలు చారీ సభ్యులుగా, ఆనందం, పుండరీకం, జీవోల కమిటీ కన్వీనర్ గా ఇర్షాద్, సభ్యులుగా సామ్య నాయక్, దేవి సింగ్, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ గా వేణుగోపాల్, సభ్యులుగా పద్మావతి, వినయ పాటిల్, కల్చరల్ కమిటీ కన్వీనర్ గా జయపాల్, సభ్యులుగా రఘురామ్ రెడ్డి, యాదగిరీలు ఎన్నికయ్యారు.ఎన్నికలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ లు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**సిర్గాపూర్, నవంబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడ్పల్ పంచాయితీ లక్ష్మణ్ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్, భవాని మాత ఆలయ వార్షికోత్సవాలను ఆదివారం వేద మంత్రాల మద్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వార్సి కోత్సవ పూజా కార్యక్రమాలకు మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల రెడ్డి హాజరై ఆలయంలోప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆల యానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను తండా వాసులు సాదరంగా ఆహ్వా నించి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ అధ్య క్షులు సంజీవ్‌రావు పాటిల్, తాజీ మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మిబాయి రవీందర్ నాయక్,మాజీ ఎంపిటిసి సభ్యులు రమేష్, నాయ కులు యాదవ రావు, అంజాగౌడ్ పాల్గొన్నారు.

## మొదటి రోజు గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతం

**13408 మంది అభ్యర్థులకు గానూ**
**ఉదయం మొదటి పేపర్‌కు 7,420 హాజరు**
**మధ్నాహ్నం రెండో పేపర్‌కు 7412 మంది హాజరు**



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రెండో రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన టిజిపిఎస్‌సి గ్రూప్-3 పరీక్షలు మొదటి రోజు ఆదివారం నిర్వహించిన పరీక్షలు జిలాల్లో ప్రశాంతంగా ముగిశాయి. అభ్యర్థులు ప్రశాంత వాతవరణంలో పరీక్షలు రాయడానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. నిమిషం నిబంధనతో అభ్యర్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అభ్యర్థులను తనిఖీ చేసిన తర్వాతరు పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. పరీక్షల నిర్వహణకు జిల్లా కేంద్రంలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు నిర్వహించిన జనరల్ స్టడీస్‌అండ్ జనరల్ అబిలిటి పేపర్-1కు 13,408 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 7,420 మంది పరీక్ష రాయగా 5,988 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించిన హిస్టరి పోలిటి,సొసైటీ పేపర్-2కు 13,408 మంది అభ్యర్థులు హాజరు కావా ల్సి ఉండగా 7412 మంది హాజరు కాగా 5996 మంది హాజరు కాలేదు. కాగా ఒక్క నిమిషం అలస్యం నిబంధ నతో పలువురు విద్యార్థులు వెనుదిరిగారు.

**పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్,సీపీ**

గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,సీపీ డాక్టర్ అనురాధలు సందర్శించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, అంబిటస్ హైస్కూల్, ఎస్ఆర్ డిజి స్కూల్, సిద్దార్థ హై స్కూల్ ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. కాగా సీపీ డాక్టర్ అనురాధ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎన్సాన్‌పల్లి తదితర పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘ టనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మడమతిప్పే సంస్కృతి మాకు లేదు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ**
**క్లిష్ట పరిస్థితుల్లోనూ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు**
**రైతుభరోసా కూడా ఇస్తాం : మంత్రి దామోదర్ రాజనర్సింహ**





మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, సన్మానిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

**జోగిపేట, నవంబర్ 17, ప్రభాతవార్త:** మాట ఇస్తే కట్టుబడి ఉంటాం, మడపతిప్పే అలవాటు తమకు లేదని, ఎన్ని వ్యవప్రయాసలకోర్చైనాసరే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోని ప్రజాప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న సందర్భంగా జోగిపేటలోని ఎన్టీఆర్ మినిస్టేడియం ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన వార్షికోత్సవ ప్రజాపాలన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తొమ్మిదనరేళ్ల నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక అవస్థలు పడ్డారని, కనీసం తమ అవసరాలగూర్చి ప్రశ్నించే పరిస్థితి లేకుండె అని, కానీ ఈ రోజు కాంగ్రెస్ హయాంలోని ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి స్వేచ్ఛ లభించిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధానంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించిందని, అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకంలో ఐదు లక్షల నుంచి పదిలక్షలకు పెంచిందని, నాణ్యమైన వైద్యం పేదలకు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అంతేకాకుండా ఐదు వందలకే ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నామన్నారు. వీటితోపాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికి 18వేల కోట్లు రుణమాఫీ చేశామని, మరో పదివేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉందని, అవి కూడా తప్పకుండా చేస్తామని అన్నారు. వీటితో రైతుబంధు లాగే రైతు భరోసాను కూడా త్వరలో ఇవ్వనున్నామని, ఇందులో రైతులకు ఎలాంటి అనుమానాల అవసరంలేదన్నారు. ఇకపోతే రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 54వేల ఉద్యోగాలు ఇచ్చామని, రాష్ట్రంలో ప్రకటించిన మాదిరిగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తూ ముందుకు సాగుతూ యువతలో ఆశలు ఉపాధి అవకాశాల కల్పన పట్ల భరోసా కల్పిస్తుంది తమ కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ఇవేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా పదహారు నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని, అలాగే 8 మెడికల్ కళాశాలలు ఆరంభించామని తెలిపారు. అంతేకాకుండా రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఎవరూ ఊహించని విధంగా ఎనభైశాతం మేరకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందన్నారు. ఏడు లక్షల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రంలో అత్యంత క్లిష్టమైన పరిస్థితులను అధిగమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇకపోతే తమ అందోలు నియోజకవర్గం విషయానికొస్తే జోగిపేటకు ప్రాంతంలో రూ.60 కోట్లతో కొత్త ఆసుపత్రి, నలబై కోట్లతో నర్సింగ్ కళాశాల, మరో 12 కోట్లతో వట్‌పల్లికిఇ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేశామన్నారు. అంతేకాకుండా సింగూరు కాలువల లైనింగ్ పనులకు 168 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మరికొన్ని రోజుల్లో అందోలు నియోజకవర్గం రూపురేఖలు మారిపోనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకే కలెక్టర్‌పై దాడి**

ఇటీవలే భూసేకరణ కోసం వెళ్లిన కలెక్టర్‌పై కుట్రపూరితంగా దాడి చేయించి రాష్ట్ర ప్రభుత్వాన్ని బదలాం చేయాలని ప్రయత్నిస్నున్నారని, భూములు లేని వారు, భూములు కోల్పోనివారు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని ఇలాంటి సంఘటనకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. ఈ సంఘటన విషయంలో ఢిల్లీదాకా పోయి రాజకీయం చేయాలని ప్రయత్నాలు చేశారని ఆయన ఆరోపించారు. రాజకీయంలో గుండాయిజం, దౌర్జన్యం ఎప్పటికి నడవదని మంత్రి దామోదర్ విమర్శించారు. భూసేకరణ విషయంలో తమ ప్రభుత్వం ఎవరికీ అన్యాయం చేసే ఉద్దేశంతో లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపాలే తప్ప రౌడీయిజం చేస్తామంటే ఎవరూ సహించరని ఆయన పేర్కొన్నారు. భూసేకరణ చట్టం తీసుకువచ్చన చరిత్రనే కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌ల నిర్మాణంలో భూసేకరణ సహేతుకంగా లేకపోతే, ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన తెలిపి రైతులు కోర్టులను ఆశ్రయించి ఎకరాకు 12లక్షలు సాధించుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర చంద్రశేఖర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, పరిశ్రమల కార్పోరేషన్ ఛైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి, మదన్‌రెడ్డి, చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటి ఛైర్మెన్ మక్త జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు రంగ సురేష్‌గుప్త, రేఖా ప్రవీన్, సురెందర్‌గౌడ్, డాకూరి శంకర్, చిట్టిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల ప్రవీన్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీ కమిటీ నూతన కార్యవర్గం

**నర్సాపూర్ నవంబర్ 17 ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా కాలనీ సభ్యులు ఎన్నుకున్నారు ఈ మేరకు వెంకటేశ్వర కాలనీ కమిటీ అధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది అంజిరెడ్డి, సూరారంనర్సింలు,గుండం కిషన్,ప్రధాన కార్య దర్శి కల్లూరి ఆంజనేయులు, కోశాధికారి:అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు, శంకర్ నాయక్ ప్రచార కార్యదర్శులు.రాజు,చందర్,రమేష్,.మన్నె రవి కుమార్ సలహాదారులు శ్రీనివాస్, సత్యనారాయణ,యాదగిరి, బుచ్చా నాయక్ కార్యవర్గ సభ్యులు, నవీన్, శ్రీధర్, అశోక్,శ్రీనివాస్,వెంకట్ గౌడ్,ప్రభాకర్,సంతోష్, మల్లేష్, విఠల్, రాజు,చందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు ఉంటుందని కాలనీ వాసులు తెలిపారు నూతన అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మరియు పాలకవర్గం మాట్లాడుతూ పరిష్కారం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు పండించి కృషి చేస్తామని తెలిపారు ఎన్నికైన వారిని సభ్యులు శాలువాలతో సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నర్సాపూర్ రూరల్ నబంబరు,17 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి కొండాపూర్ గ్రామ శివారులో ఆదివారం నాడు చోటుచేసుకుంది. స్థానిక ఏఎస్ఐ కృష్ణ కథనం ప్రకారం.. హైదరాబాదుకు చెందిన అల్లం కౌశిక్ రెడ్డి వయస్సు 19 హైదరాబాదులో ప్రైవేట్ జాబు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం నాడు తన బైక్ పై అతను మరియు స్నేహితుడు రుషితో కలిసి హైదరాబాద్ నుండి బైక్ రైడ్ కోసమని జోగిపేట్ వెళ్లి అక్కడి నుండి నర్సపూర్ వచ్చి నర్సపూర్ నుండి హైదరాబాద్ వెళ్తుండగా కొండాపూర్ గ్రామ శివారులోకి రాగానే వేగంగా బైక్ నడుపుతుండగా బైక్ స్కిడ్ కావడంతో రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు రోడ్డుపై పడిపోయిన వారి తలకి గుద్దడంతో వాళ్లు అక్కడికక్కడే మరణించారు. మృతుని తల్లి సునీత ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఆత్మ కమిటి ఛైర్మన్‌గా మల్లారెడ్డి

### -గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

**చౌటకూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్‌నాయకులు తిమ్మారెడ్డిగారి మల్లారెడ్డిని ఆత్మకమిటి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా మల్లారెడ్డి పేరుకు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. జోగిపేట వ్యవసాయ సహా య సంచాలకులు (ఏడిఏ) పరిధిలోని అందోలు, పుల్కల్, చౌటకూరు, హత్నూ ర్ మండలాలతో పాటు అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ)గావ్యవహిరస్తారు. ఆత్మకమిటిఛైర్మన్‌తోపాటు 18 మందిని డైరెక్టర్‌లుగా నియమిస్తూ ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనున్నది. మల్లారెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహా తండ్రి మాజీ మంత్రి స్వర్గీయ రాజనరసింహాతో కలిసిపార్టీ అభ్యున్నతికి తనవంతు సేవలందిస్తూ వస్తున్నారు. తండ్రికి విధేయుడిగా ఉంటూ వచ్చిన మల్లిరెడ్డి దామోదర్ రాజ నర్సింహా రాజకీయ ప్రవేశం చేసి శాసన సభ్యులుగా తొలి మారు శాస నసభ తలుపులు తట్టిననాటి నుంచి దామోదర్ రాజ నర్సింహా కు విధే యుడిగా ఉంటూ వస్తున్నారు. 4దశాబ్దాలుగా పార్టీ పురోగతికి కృషి చేస్తున్న మల్లారెడ్డికి ఆత్మ కమిటి ఛైర్మన్‌గా నియమించడం సబబే అని ఉమ్మడి పుల్‌కల్‌మండల కాంగ్రెస్‌నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

## మహారాష్ట్ర ఎమ్మెల్సీ బాబుసింగ్ మహారాజ్‌కు సన్మానం

**కంగ్టి,నవంబరు 17, ప్రభాతవార్త:** మండలపరిధిలోని రాజారామ్ తండాలో ఆదివారం జై భవాని మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ మహన్ తపస్విరామ్‌రావ్‌మహారాజ్ మందిరాల 11వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు ఆదివారం వేదమంత్రాల మధ్య ఘనంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. వార్షికోత్సవ పూజాకార్యక్రమాలకు బంజారా కాశీ పౌరదేవి పీఠాధిపతి, ఎమ్మెల్సీ బాబు సింగ్ మహారాజ్ పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తండాకు చేరుకున్న బాబుసింగ్ మహా రాజ్‌ను ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. శనివారం రాత్రి ఆలయ పరిసరాల్లో తండా వాసులతో పాటు పరిసర తండాలకు చెందిన వారు భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు.భక్తి మార్గంలో పయ నించాలని, నిత్యంకొంత సమాయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలని సూచించారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, అప్పుడు ఆరోగ్యం తమ అదుపులో ఉంటఉందన్నారు. ఆలయానికి చేరు కున్న భక్తులు మహా రాజ్ ఆశ్వీరచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో తండా నాయక్, కారో బారి, మాజీ సర్పంచ్ భిరు నాయక్, మాజీ ఎంసిటిసి సభ్యులు గంగారాం, తాజామాజీ సర్పంచ్ లక్ష్మణ్, మణికం, బాబూషింగ్, గోపాల్, రామ్ కిషన్, చందర్ జీవన్, రవి డీలర్, రవీందర్, కిషన్, బలదేవ్ పాల్గొన్నారు



మహారాష్ట్ర ఎమ్మెల్సీ బాబుసింగ్ మహారాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## సిరూర్‌లో రోడ్డుపై రాస్తారోకో

### -రోడ్డును తవ్వేశారు-నిర్మాణం మరిచిపోయారు
### -దుమ్ము దూళితో డస్ట్ అలర్జీ-తరచూ ప్రమాదాలు

**రాయికోడ్, నవంబరు17, ప్రభాతవార్త:** దశాబ్దాల క్రితం మాస్టర్ ప్లాన్‌తో (45 కిలో మీటర్లకు పైబడి నేరుగా మూలమలుపులు లేకుండా) నిర్మించిన ఆ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోక పోతు ఒడటంతో గ్రామస్తులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి రోడ్డును అయితే తవ్వేశారు కాని మర మ్మత్తులు చేయడంలో మాత్రం విఫలం కావడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతూ వస్తున్నారు. ఆదివారం సిరూర్ గ్రామస్తులు రోడ్డుపై ముళ్లకంచెలు వేసి రాకపోకలను అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తివివరాల్లోకి వెళితే... మండలపరిధిలోని అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డులోని సిరూర్ గ్రామం వద్ద (దాదాపుగా మూడునుంచి నాలుగు కిలో మీటర్లు) పూర్తిగా ధ్వంసం అయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డుపై ప్రయాణం సంకటంగా మారడంతో రోడ్డుమరమ్మత్తులకై పూర్తిగా తవ్వేశారు. వాహనాలపై ప్రయాణించడం ప్రాణ సంకటంగా మారిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రోడ్డును తవ్వే యడంతో వాహనాల రాకపోకల సందర్భంగా దుమ్ము దూళి వస్తుండటంతో డస్ట్‌అలర్జీకిగురవుతున్నామని గ్రామస్థులు, రోడ్డుపై ప్రయాణం బారంగా మారిందని వాహన చోదకులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకు పోవడమేతమనిత్యకృత్యమయిందని గ్రామస్థులు విచారంవ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహా నాలుఎక్కడికి అక్కడే ఆగిపోవడంతో ఆటుగా అత్యవసరంగా వెళ్లే ప్రయా ణ కులు పాట్లు పడాల్సి వచ్చింది. ప్రభుత్వం స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్థులతో పాటు అటుగా నిత్యం ప్రయాణించే వాహనాలు చోదకులు డిమాండ్ చేస్తున్నారు.

